


సూర్య
దినపత్రిక
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
ఆదివారం 11 జనవరి 2026
పేజీలు 8


## గత సీజన్ బోనస్ గల్లంతు.. ఈ సీజన్ సన్నలకు..

# బోనస్.. అందేనా?



- వడ్లు అమ్మి 2నెలలు అయిన బోనస్ అందలేదు
- జిల్లాలో 22.67 బోనస్ పెండింగ్
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ, సింగిల్‌విండో ఆధ్వర్యంలో వానకాలం సీజన్‌లో ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తామని కాంగ్రెస్ సర్కారు ప్రకటించింది. వడ్లు అమ్మి రెండు నెలలు అయిపోయిన సగానికిపైగా రైతులకు బోనస్ డబ్బులు అందక అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు ఇప్పటికే ప్రభుత్వ ధాన్యం విక్రయించి రెండు నెలలైనా డబ్బులు చెల్లించడం లేదు కాంగ్రెస్ సర్కారు బోనస్ వేస్తామంటే ప్రభుత్వ కొన ుగోలు కేంద్రానికి విక్రయించి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సన్నరకం ధాన్యానికి బోనస్ డబ్బులు ఖాతాల్లో పడకపోవడంతో రైతులు ప్రతిరోజూ వ్యవసాయ, బ్యాంకులు, ఐకేపీ, సింగిల్‌విండో

మిగతా 2లో

**చాలా మందికి బోనస్ డబ్బులు రాలేదు..**

జిల్లా సివిల్ సప్లైఅధికారికి సూర్య దినపత్రిక జిల్లా ప్రతినిధి వివరణ కోరగా జిల్లాలో సన్నా వడ్లకు గాను మొత్తం 54 కోట్లు నిధులు రావల్సి ఉండాగా అందులో 31.36 లక్షలు రైతులకు బోనస్ రావడం జరిగింది ఇంకా 22.67 లక్షల రూపాయలు బోనస్ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయి ఇంకా చాలా మంది బోనస్ రావల్సి ఉంది జనవరి 10 లోపు మిగిలిన రైతులకు బోనస్ ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉందన్నారు.

– రైతు బాలప్ప

# ఎన్నికల్లో సత్తా చాటాలి

## ఆత్మకూరుకు పూర్వ వైభవం తీసుకువస్తా : మంత్రి



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిటిసి సభ్యుడు వల్ల దాస్ అనిల్ కుమార్ గౌడ్, రానున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో ఆత్మకూరు మున్సిపాలిటీలోని 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందే విధంగా ప్రతికార్యకర్త సైనికుడిలా ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం రాత్రి హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో సమావేశమై దిశనిర్దేశించారు. రాజుల కాలం నుండి ఎంతో వైభవంగ వెలుగొందిన ఆత్మకూరు గత పాలకుల నిర్లక్ష్యంతో పూర్తిగా వెనుకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరుకు తిరిగి పూర్వవైభవం తీసుకో రావడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నానని అందులో భాగంగానే జూరాల గ్రామం వద్ద రూపాయిలు 123 కోట్ల నిధులతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నామని, ప్రస్తుతం తాత్కాలిక రోడ్డు ఏర్పడడంతో రాకపోకలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే గొప్ప శుభవార్త వింటారని వెల్లడించారు. కాంగ్రెస్ లో చేరిన అనిల్ గౌడ్.. ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు, డాక్టర్ బీచుపల్లి గౌడ్ కుమారుడు, డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్ సోదరుడు, వల్లబ్ దాస్ అనిల్ కుమార్ గౌడ్ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పలు విషయాలను చర్చించి అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తులసిరాజు యాదవ్, మునిసిపాలిటీ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్‌ఫ్ చెక్కులు పంపిణీ
- ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి, తిమ్మాజిపేట మండలాలకు చెందిన అర్హులైన కుటుంబాలకు కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ పథకాలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పరిపాలనకు నిదర్శనమని తెలిపారు. పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారంగా మారకూడదనే ఉద్దేశంతో ఈ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ప్రతి అమ్మాయి జీవితం వెలుగులతో నిండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రధానమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి చేకూర్చే బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. పథకాల నుంచి ఎవరైనా దూరమై ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు

మిగతా 2లో



## క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు

# గుర్తింపు పొందవచ్చు

## - ఎమ్మెల్యే మేఘారెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్‌కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాసాయి క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ క్రీడను నిర్వహించేం దుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు

మిగతా 2లో

## బోనస్.. అందేనా?

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాలకు తిరగడం పరిపాటిగా మారిపోయింది ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే రైతులకు బోనస్ వేయాలని జిల్లా రైతులు కొరుతున్నారు.

**బోనస్ ఇస్తామని చెప్పినందుకు సన్నావడ్లు వేశా.... రైతు శాంతాన్ రెడ్డి :** ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తామని చెబితే మోసపోయా కొనుగోలు కేం ద్రంలో సన్నరకం ధాన్యం అమ్ముకున్నా. 107 క్వింటాళ్ల సన్నరకం ధాన్యానికి రూ.50 వేలపైన బోనస్ రా వాల్సి ఉంది. డిసెంబర్ నెలలో అమ్మితే నేటికీ రాలేదు. అధికారులను అడిగితే మాకేమీ తెలియదు, నేరు గా బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు పడతాయని చెబుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్ముకున్నా. రూ.40వేల బోనస్ డబ్బులు రావాలి. ప్రైవే టు వ్యాపారులకు అమ్ముకున్నా నష్టపోయేవాడిని కాదు. పెట్టుబడికి డబ్బులు అవసరం ఉం ది. అప్పులు చేయాల్సి దుస్థితి నెలకొంది ఇప్పటికే జిల్లాలో కొంతమందికి మాత్రమే బోనస్ వచ్చింది ఇంకా

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ఎదురైతే తమ ఎమ్మెల్యేగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ నిధి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి , ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు సర్పంచ్‌లు, స్థానిక మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ మండల మరియు పట్టణ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఆయన క్రికెట్ ఆటఆడి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## లోకపల్లి సర్పంచును సన్మానించిన బిజ్వార్ గ్రామస్థులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట మండలం లోకపల్లి సర్పంచ్ శేఖర్ గౌడ్‌ను బిజ్వార్‌కు వచ్చిన సందర్భంగా గ్రామస్థులు ఘనంగా శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. బిజ్వార్ గ్రామ ఆడపడుచు భర్త చంద్ర శేఖర్ గౌడ్ సర్పంచ్ కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. హెచ్. నర్సింహా, మహేష్ గౌడ్, సువర్ణ, ఆనంద్ గౌడ్, చెన్నారెడ్డి, అశోక్, రమేష్, తులసీదాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

## 11న ముగ్గుల పోటీలు : ఆర్యవైశ్య మహిళా సంఘం

**అచ్చంపేట సూర్యన్యూస్:** పట్టణంలోని శ్రీవాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో నేడు ఆదివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అచ్చంపేట పట్టణ మహిళామణులకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. తేదీ:11.01. 2026 ఆదివారం రోజుఉదయం 10. గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని,న్యాయ నిర్ణేతలు నిర్ణయించిన వారికి మొదటి ముగ్గురు విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడతా యని, ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని తెలిపారు.ఆసక్తి గల మహిళలు అందరూ పాల్గొనవాల్సిందిగా మనవి చేశారు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న దల చిన మహిళలు ఎవరి రంగులు వారే తీసుకుని రాగలరని నిర్వాహ కుల సూచిం చారు. సమయ పాలన పాటించాలని,కావున మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులపోటీ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

### - డెస్క్ జర్నలిస్టులకు అన్ని సంక్షమ పథకాలు వర్తింపు - టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వస్తాయని ఇందులో ఎవరు అపోహ చెందాల్సిన అవసరం లేదని టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొందరు కావాలని పని కట్టుకొని డెస్క్ జర్నలిస్టుల విషయములో దుష్ప్రచారం చేస్తున్నారని డెస్కు జర్నలిస్టులకు ప్రతి సంక్షమ పథకం వర్తింప చేస్తామని, బస్సు పాసులు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలోనూ వర్తింపజెస్తామని స్పష్టం చేశారు. 60 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన టి యు డబ్ల్యూ జె యూనియన్ నిరంతరంగా జర్నలిస్టుల పక్షనే పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వానికి కొమ్ము కాసే యూనియన్ కాదని, జర్నలిస్టుల సంక్షమం అభివృద్ధి యూనియన్ అంతిమ లక్ష్యం అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో అతి త్వరలోనే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు, హెల్త్ క్యాంపులో నిర్వహిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలోనూ యూనియన్ కట్టుబడి ఉందని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు అక్రిడేషన్లు తప్పనిసరిగా వర్తింప చేస్తామని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 252 పై కొందరు విష ప్రచారం చేస్తున్నారని, ఈ జీవో వల్ల ఏ ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అన్యాయం జరగదని మరోసారి పునరుద్ఘాటించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు సంక్షమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు. అంతకముందు యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కాటం నాగరాజు అధ్యక్షతన జిల్లా తొలి కార్యవర్గ సమావేశం. యూనియన్ లో పలు తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, కోశాధికారి జిల్లెల రఘు,, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు పవన్ కుమార్ రెడ్డి, భాస్కర రావు ఐలమోని శేఖర్, గోకులం వెంకటేష్, మెహరాజ్, రవీందర్ గౌడ్, గొడుగు వెంకటయ్య, రాజు గౌడ్, ప్రభాకర్, వేణు చారి, శివ, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా సింగరాజు ప్రసాద్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** శంషాబాద్‌లో ఇటీవల నిర్వహించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభల్లో పాలమూరు విభాగం, నాగర్ కర్నూల్ జిల్లాఅబశ్రీశ్రీకు చెందిన సింగరాజు ప్రసాద్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో--కన్వీనర్‌గా నియమించారు. నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ప్రకటించారు. ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలకు చెందిన విద్యార్థి నాయకుడైన ప్రసాద్ కుమార్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించడంపై నాగర్ కర్నూల్ జిల్లా ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ప్రసాద్ కుమార్ నాగర్ కర్నూల్ నగర కార్యదర్శిగా, విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్‌గా, అలాగే జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలు, విద్యారంగ సమస్యలపై సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. తనపై ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, సంఘటనే బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుండగా ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

### - గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా - అనుమతులు తప్పనిసరి : తహసిల్దార్ కె ఎల్లన్న



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్** మండలంలోనీ ఆయా గ్రామాలలో మట్టి తరలింపుకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని తహసిల్దార్ కె ఎల్లన్న తెలిపారు. ఆదివారం ఉంద్యాల గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు నర్వ మండలం లంకాల శివారులోని ఓ రైతు పొలంలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తుండగా పోలీసులు ట్రాక్టర్‌లను అడ్డుకున్నారు. తమ మట్టి ట్రాక్టర్లను పోలీసులు అడ్డుకోవడంపై గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ధర్నా సమాచారం అందుకున్న తహసిల్దార్ ఎల్లన్న, ఎస్ఐ కృష్ణ ఓబుల్ రెడ్డి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడుతూ మట్టి తరలింపుకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని వారు తెలిపారు. మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలుపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. గ్రామ సర్పంచ్ కోట్ల ఆంజనేయులు ఉపసర్పంచ్ యోన గ్రామస్తులు సత్యశిల రెడ్డి బాలకృష్ణ రెడ్డి చెంద్రా యుడు మైపాల్ ఎంకుల్ తదితరులు ఉన్నారు.

## ఊర్కొండ కల్వకుర్తి డివిజన్‌లోనే ఉండాలి



**ఊర్కొండ, సూర్యన్యూస్:** ఊర్కొండ మండలనీ కల్వకుర్తి డివిజన్ లోనే ఉంచాలని మండల కేంద్రంలోని కల్వకుర్తి- జడ్చర్ల ప్రధాన రహదారి వద్ద జేఏసీ నాయకులు రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అతి దగ్గరలో ఉన్న కల్వకుర్తి డివిజన్ ని కాదని నూతనంగా ఏర్పాటు కానున్న జడ్చర్ల డివిజన్‌లో ఊర్కొండ మండలనీ కలుపుతానని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించడం సబబుకాదని వారు విమర్శించారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలో మండల ప్రజలు సంతోషంగా ఉన్నారని 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కల్వకుర్తిని కాదని 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న జడ్చర్లను డివిజన్ లో కలుపుతామని ప్రకటించడం ఆయన అవివేకమని వారు పేర్కొన్నారు. కల్వకుర్తి ముద్దు జడ్చర్ల వద్దు అని దీక్షలు ప్రారంభించారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చేవరకు దీక్షలు విరమించేది లేదని వారు తెలిపారు. ఈ దీక్షలో నిరంజన్ గౌడ్, రాజేందర్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మేకల శ్రీనివాస్, తాడెం చిన్న, వీరస్వామి మాదిగ, జంగయ్య, కానుగుల జంగయ్య తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన ధరూర్ విద్యార్థిని యుక్త శ్రీ



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ జె. శ్రీనివాస్ రెడ్డి కూతురు యుక్త శ్రీ గురువారం కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సులో రైతులకు ఉపయోగపడే స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టు తయారు చేసి ప్రదర్శించి జాతీయస్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైంది.

## ఉమామహేశ్వర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న బిజెపి నేతలు





**అచ్చంపేట సూర్యన్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం బిజెపి నేతలు అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతంజి. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు, రాష్ట్ర అధికారి ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, అచ్చంపేట నియోజకవర్గం వివిధ మండలం అధ్యక్షులు పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఐకత్యను పెంచుతాయి : ఎసై జెలందర్ రెడ్డి



**పెద్ద మందడి సూర్యన్యూస్:** క్రీడలు మనషుల మధ్య ఐకత్యను పెంచుతాయని పెద్దమందడి ఎసై జెలందర్ రెడ్డి అన్నారు మండలం లోని జగత్ పల్లి గ్రామం లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జగత్‌పల్లి ప్రీమియర్ లీగ్ పేరిట నేర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును స్థానిక సర్పంచ్ పెంటనా యాదవ్ తో కలిసి ప్రారంభించారు సర్పంచ్ బంతిని విసరగా ఏస్పై బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సహ పరిచారు అనంతరం ఏస్పై జెలందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత మద్యానికి బానిస కాకుండా తల్లిదండ్రులా ఆశయ సాధనకు అనుగుణంగా నడుచుకోవాలి కోరారు. పండుగలు,ప్రతీయక రోజులలో క్రీడలు నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. క్రీడాలా వల్లా ఐకథ్యతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉలషం అర్పడ్తాయని చెప్పారు. సర్పంచ్ పెంటనా యాదవ్ మణిగిల్లా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్థులు శ్రీనివాస్ యాదవ్, మన్యం కొండా యాదవ్ పాల్గొన్నారు.

## మసీద్ భూమి పూజ కార్యక్రమం



**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబాయి మండలకేంద్రం లో నూతనంగా నిర్మిస్తున్న మసీదు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించి మసీదు నిర్మాణానికి భూమి పూజ అదేవిధంగా బోరును కూడా వేపిచ్చడం జరిగింది. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ



**సూర్య న్యూస్ /ఆత్మకూరు:** ఆత్మకూరు పట్టణంలో శనివారం మండలానికి బంజూరైన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళు తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా 32 మంది లబ్ధిదారులకు 1,94,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు తులసి రాజు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు న్యాయం చేయండి

### రైతులు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డికి వేడుకోలు



**సూర్య ఉండవల్లి న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని పొగాకు పంట పండించిన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతులు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డికి విన్న మించారు. శనివారం తన నివాసంలో ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డిని కలిసి రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. అధిక ఎక్సైజ్ సుంకం విధించి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. పొగాకు పంట జోగులాంబ గద్వాల జిల్లాలో అధికశాతం సాగు చేస్తున్నట్లు పన్నులు విధించడం వల్ల చట్టబద్ధమైన సిగరెట్లకు డిమాండ్ తగ్గుతుందని అక్రమ వ్యాపారం పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాకపోవడం వలన నష్టాలు పాలు అయ్యే అవకాశం ఉండదని ఆవేదన వ్యక్తపరిచారు. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి పొగాకు రైతులకున్యాయం జరిగేందుకు చర్యలు తీసుకుంటానని వారు హామీ ఇచ్చారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తున్న బీజేపీ

**- ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**

**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005లో యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నదని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చి ప్రజల ఉపాధిహక్కును కాలరాస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన ఎన్నో చట్టాలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నదని విమర్శించారు. కోవిడ్ సమయంలో ఈ ఉపాధిహామీ పథకం కోట్లాదిమందికి అండగా నిలిచిందన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల గతంలో ప్రజలకు ఏడాదికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ఇప్పుడు వీబీజీ రామ్ జీ చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందన్నారు. ఇప్పుడు ఈ చట్టం కింద కేంద్రం ఎంపికచేసిన పంచాయతీల్లో మాత్రమే పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయంపై కాకుండా ఢిల్లీ నిర్ణయంపై ఆధారపడి ఉంటాయని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడం సరికాదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 30 వరకు జిల్లాలోని 423 గ్రామాల్లో పర్యటించి ఈ చట్టాన్ని యాదివిదిగా అమలు చేసేలా గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు మహాత్మాగాంధీ జాతీయ ఉపాది హామీ చట్టంలో జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు తెలియజేయడానికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలో పర్యటనలు. చేస్తారని, అందులో భాగంగా వచ్చే నెల 8న లక్షమందితో మహబూబ్నగర్ నుంచే సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో టిజీ ఎంఎఫ్ సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ మార్, ఎన్ పీ.వెంకటేశ్, దుష్యంత్ రెడ్డి, లింగం నాయక్, సీజే బెనహర్, సాయి బాబా, రాములు యాదవ్, రాజేందర్ రెడ్డి, అజ్మత్‌అలీ, ఫయాజ్, శేఖర్ నాయక్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమనాథ్ ఆలయ స్వాభిమాన దినోత్సవం



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో రాజోలి బిజెపి మండల అధ్యక్షుడు కనికే శశి కుమార్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అడివేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శశి కుమార్ మాట్లడుతూ 1026 జనవరిలో గజిని మహమ్మద్ సోమనాథ్ ఆలయంపై దాడి చేసి మందిరాన్ని కూల్చేశాడు విశ్వాసం నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప ఆలయంపై అనారిక దండయాత్ర జరిగి 2026 సంవత్సరంకు వంద సంవత్సరాలు పూర్తవుతుంది సోమనాథ్ మందిరం ఈ 1000 సంవత్సరాలు సహనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా మనం ఈ సంవత్సరం సోమనాథ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటాము వెయ్యి సంవత్సరాలు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ ఆలయం ఇప్పటికీ సగర్వంగా వైభోపేతంగా నిలబడింది మందిరం. ఈ సంవత్సరం 75వ వార్షికోత్సవం కూడా 2026లోనే జరుగుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాటి ప్రధాని సర్దార్వల్లభాయ్ పటేల్ 1947లో ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఆ తరవాత 1951మే 11 న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారు 1026 సంవత్సరంలో దండ యాత్ర మూడు రోజుల పాటు కొనసాగింది. హృదయ విదారక గాయన్ని స్మరించుకుంటూ శ్రీశ్రీశ్రీ అడివేశ్వర స్వామి దేవాలయంలో పూజలు అర్చన హారతులు ఓంకారం మంత్రాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. పూజా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంఘాల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు ఈసీ ఆంజనేయులు, మండల నాయకులు, గోవిందరాజులు, రాజేష్, కొంకతి రాము, పూజారి అడవి స్వామి, తిరుమలేష్,వినోద్ స్వామి, మంజునాథ స్వామి, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్‌కు పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి

## - పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్యన్యూస్:** పెన్షనర్స్‌కు పెండింగ్లో ఉన్నబెనిఫిట్స్‌ను వెంటనే ఇవ్వాలని విశ్రాంత పిఈటి బి గోపాలం అన్నారు. పట్టణ కేంద్రంలో పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో రెండవ శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో 52మంది సభ్యులు పాల్గొని, తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తామని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం ,బి. భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెన్షనర్స్ కు రావలసిన పెండింగ్లో ఉన్న బెనిఫిట్స్ ను అందించాలని, గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 42 మంది పెన్షనర్స్ వారికి రావలసిన బెనిఫిట్స్ అందక, మరణించారని ఆవేదన వ్యక్తపరుస్తూ, వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించి, ప్రభుత్వము వెంటనే పెన్షనర్స్ కు రావలసిన ఐదు డిఏలు, కొత్త పిఆర్సి, ఉచిత ఆరోగ్య సేవలు అందించాలని, పెన్సిల్ నర్సులు ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెన్షనర్స్ అందరికీ వారి లైఫ్ పర్సనల్ డీటెయిల్స్ బుక్ లెట్ కాపిని అధ్యక్ష కార్యదర్శులు అందించారు. పెన్షనర్స్ అందరూ లైఫ్ సర్టిఫికెట్ అందించాలని, ఐటీ ఫార్మ్ సబ్మిట్ చేయాలని వారు తెలిపారు.తులసప్ప సార్ 79వ జన్మదిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి. సజ్జన, కోశాధికారి సిద్ధి లింగయ్య, సూర్య ప్రకాష్, అరుణ, సుజాత, విద్యావతి, నర్సమ్మ ,సయ్యద్ మూలాన, నారాయణరెడ్డి ,రాములు, తిప్పారెడ్డి, సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, జనార్ధన్ , సిద్ధి రాములు, 52 మంది సభ్యులు పాల్గొన్నారు.

# చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట మండలం సింగారం,చిన్న జాట్రం గ్రామాల్లో శనివారం చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించారు.ఈ శిబిరాన్ని సింగారం లో సర్పంచ్కే. నాగిరెడ్డి, చిన్నజట్రంలో సర్పంచ్ జ్యోతి ప్రారంబిం చారు.ఈ కార్యక్రమంలో చేయుట స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పి ఈశ్వరమ్మ ప్రధాన కార్యదర్శి టి మాధవ్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఈజీఎస్ సోఫి ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సర సలహాదారులు రమేష్ కుమార్ నడిమింటి నగేష్ తిమ్మప్ప వార్డ్ మెంబర్ చక్రవర్తి అప్రోమెస్టిక్ సరోజినీ హాస్పిటల్ భాను ప్రసాద్ ఐ టెక్నీషియన్ సాయి కుమారి 85 మంది కంటి పరీక్ష చేయించుకోగా 14 మందికి అద్దాలు ఇవ్వడం జరిగింది నలుగురిని ఆపరేషన్‌కి రాయించుకోవడం జరిగింది ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తా మని సంస్థ అధ్యక్షులు. పి ఈశ్వరమ్మ జనరల్ సెక్రెటరీ టీ మాధవ్ ఉపాధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్ జిల్లా జనరల్ సెక్రెటరీ సోఫీ ఈ కార్యక్రమంలో పాల్గొని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన సర్పంచులు



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న కాంగో బండ తండా గ్రామపంచాయతీలో ఉన్న కళ్యాణ నగర్ తండాలో ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ను గిరిజన సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కానుగుబండ తండా సర్పంచ్ సందీప్ మాట్లాడుతూ, ప్రీమియర్ లీగ్ సీజన్ మ్యాచ్లో 10 జట్లు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. గెలుపొందిన వారికి గిరిజన సర్పంచుల సమక్షంలో బహుమతులు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మహేందర్ ,సర్పంచులు హరి సింగ్ నాయక్, ఎస్ రాజు నాయక్, ఉపసర్పంచులు రాజు, గోవిందు, నర్సింగ్ ,రాజు, కళ్యాణ్ నగర్ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ రాము నాయక్, లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : సర్పంచ్ వాసు రాథోడ్



**కోయిలకొండ సూర్యన్యూస్:** సమాజంలో ఉన్న యువకులు క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ వాసు రాథోడ్ తెలిపారు. శనివారం మండలంలో ఉన్న రామన్నపల్లి గ్రామపంచాయతీ లోని క్రికెట్ టోర్నమెంట్ని సర్పంచ్ వాసు రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందించడం జరుగుతుందని తెలియజేశారు. టోర్నమెంట్లో ఉల్లాసంగా ధైర్యంగా ఆడాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, వింజమూరు గ్రామ పెద్ద కుమ్మరి రాములు,మాజీ ఉపసర్పంచ్ భీమయ్య, గిరిజన నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మి మాధవ స్వామి జాతర సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరణ



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలం, మాన్ దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి మాధవ స్వామి జాతర మహోత్సవశీ సందర్భంగా గ్రామ రైతు సంఘం నాయకులు, ఆలయ కమిటీ పెద్దలు, గ్రామ ప్రజలు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మాన్ దొడ్డి గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి మాధవస్వామి కరుణా కటాక్షలతో కుల, మతాలకు అతీతంగా గ్రామంలో రైతులు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా అభివృద్ధి పథంలో వర్ధిల్లాలని ప్రతి యేట సంక్రాతి సందర్భంగా నిర్వహించించే ఉత్సవాలలో భాగంగా ఈసారి ఘనంగా నిర్వహించాలని, అందులో భాగంగా తేదీ:14-01-2026, బుధవారం రోజున స్వామి ప్రభోత్సవం,తేదీ 15-01-2026, గురువారం రోజున ఉదయం లక్ష్మి మాధవ స్వామి కళ్యాణోత్సవం,సాయంత్రం స్వామి వారి రథోత్సవం, తేదీ:16-01-2026,శుక్రవారం రోజున పౌరుసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అలాగేబండలాగుడు కార్యక్రమాలు, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, రంగవల్లీ పోటీలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు శివ స్వాములు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఉర్దూ ఘర్ ను ఆపాలి

### - జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య

**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణంలో దళితుల ముస్లింల మధ్య విభేదాలు సృష్టించడానికి ఉర్దూ ఘర్ ను నిర్మిస్తున్నారని, కలెక్టర్,జిల్లా యంత్రాంగం,ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీ డీకే అరుణ స్థానిక జిల్లా మంత్రి వాకిటి శ్రీహరి స్పందించి అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఉర్దూ ఘర్ను ఆపాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బోరు కృష్ణయ్య శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితులందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటనలో తెలిపారు.

# అయిజ మున్సిపాలిటీపై కాషాయ జెండానే లక్ష్యం

### - బీజేపీ శ్రేణులకు రామచంద్రారెడ్డి పిలుపు



**ఐజ సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ సమిష్టిగా, క్రమశిక్షణతో పనిచేయాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అయిజ పట్టణంలోని దుర్గా నగర్లో గల పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అయిజ పట్టణ అభివృద్ధి, అవినీతి రహిత పాలన కేవలం బీజేపీతోనే సాధ్యమని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలని, గత పాలకుల వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు. అయిజ మున్సిపాలిటీ ఎన్నికలను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆరోపించారు. మహబూబ్నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ సూచనల మేరకు ఇప్పటికే వార్డుల వారీగా ఇన్చార్జిలను, కమిటీలను నియమించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ప్రజాసేవా నేపథ్యం, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తామని, రిజర్వేషన్లు ప్రకటించే నాటికే అభ్యర్థుల ఎంపిక పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ బీమ్సేన్ రావు, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ ఆశావాదులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ రక్షనే ధ్యేయం : బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప





**కృష్ణ సూర్య న్యూస్ :** సనాతన ధర్మ రక్షనే ధ్యేయంగా హిందూ దేవాలయాల పరిరక్షణకు హిందువులందరు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప అన్నారు. జ్యోతిర్లింగల్లో ఒకటైన సోమనాథ ఆలయంపై 1026 వ సంవత్సరంలో గజినీ మహమ్మద్ దాడి చేసి 1000 సంవత్సరాలు గడిచిన సందర్భంగా దేశంలోని ప్రతి శివాలయంలో ప్రతేక పూజలు నిర్వహించి ఓంకారం పటిష్టించాలనే పిలుపుతో శనివారం మండలంలోని కున్సీ శ్రీ బోళశంకర దేవాలయంలో ప్రధాన అర్చకులు సుగురయ్య స్వామి చేత ప్రతేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మన హిందూ సంస్కృతీ సంప్రదాయాల వినశనానికి గజినీ మహమ్మద్ సోమనాథ ఆలయం పై దాడి చేయడాన్ని యావత్ హిందూ సమాజం చీకటి రోజుగా గుర్తిస్తుందని. భవిష్యత్ హిందూ దేవాలయాలు సనాతన ధర్మ రక్షణకు హిందువులు కల్సి కట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు జనార్ధనగౌడ్,అలిగేర మల్లికార్జున, పల్లె రమేష్, దుకాణం మహాదేవప్ప, నల్లె సాయిబన్న, కుర్వ బాలరాజ్, రాజు, శివరాజ్ ,పిట్టల ధర్మప్ప, హెూసమనే ప్రభు,పిట్టల ప్రభు,అలిగేరి శివాజీ, పుండ నాగప్ప, మ్యాకలి సాంబాప్ప,సిద్దు ఉప్పరి చంద్ర శేఖర్, ఈరన్న, పి మహేష్, నల్లె తరుణ్, ఏ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సగరులకు అవకాశం కల్పించాలి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు సగరులకు అవకాశం కల్పించాలని సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి పడకంటి వివేకానంద అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణం విద్యానగర్ కాలనీలోని సగర సంఘం భవనంలో కల్వకుర్తి మండల అధ్యక్షులు వావిలాల సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పడకంటి వివేకానంద సగర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సగరులు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే సగరులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని తెలిపారు, సగరులు రాజకీయంగా రాణించాలని ఆయా పార్టీలు సగరులను గుర్తించి మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు, మున్సిపల్ ఎన్నికల్లో సగరుల సత్తా చాటేందుకు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపొందిన సర్పంచ్, వార్డు మెంబర్లకు ఘనంగా శాలువాతో సత్కరించి పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా కోశాధికారి పడకంటి రాజు, ముఖ్య సలహాదారులు వావిలాల భీమయ్య, కల్వకుర్తి మండల గౌరవ అధ్యక్షులు శేగూరి దుర్గయ్య, పట్టణ అధ్యక్షులు రొట్టె రాజు, సగరుల చేతుల మీదుగా కల్వకుర్తి సగర సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు, ఆయా గ్రామాల సంఘం సభ్యులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# రామాలయంలో వైభవంగా ధనుర్మాస పూజలు



**లింగాల, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ఎంతో ప్రశాస్తి గల శ్రీ కోదండ రామచంద్ర స్వామి పురాతన దేవాలయంలో ప్రతిరోజు సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు వైభవంగా శాస్త్రక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి రామాచార్యులు శనివారం తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు తెల్లవారుజామున వేద మంత్రోచ్చునుల మధ్య సుప్రభాత సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటలకు గోదాదేవి అమ్మవారి తిరువారాధన, తిరుప్పావై, పాశురం పఠనం, 6:30 నిమిషాలకు భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం, సామూహిక సంకీర్తన, 7 గంటలకు స్వామివార్లకు నివేదించిన ప్రత్యేక ప్రసాదాలు భక్తులకు వితరణ 7:15 నిమిషాలకు ధనుర్మాస పూజలో పాల్గొన్న భక్తుల కుటుంబ సభ్యులతో గోదా సహిత రంగమన్నార్ అష్టోత్తర నామావళితో పుష్పార్చన అనంతరం భక్తులకు వేదఆశీర్వచనం ఉంటుందని పూజారి దారూరు రామాచార్యులు తెలిపారు. స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 13న వైభవంగా గోదాదేవి కళ్యాణోత్సవం, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. జనవరి 14 సంక్రాంతి వరకు ప్రతిరోజు ఆలయంలో నిత్య పారాయణం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గోదాదేవి మాత కృపా కటాక్షాలు పొందుటకు ధనుర్మాస పూజలు భక్తులు పాల్గొనాలని కోరారు.

## గురుకులాలు పేద విద్యార్థులకు వరం

### - సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య



**లింగాల, సూర్య న్యూస్:** గురుకులాలు పేద విద్యార్థులకు వరం వంటివని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య ఆకాంక్షించారు. శనివారం లింగాలలోని గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య దంపతులకు, ఉపసర్పంచ్ నాయకపు వీరాస్వామి లను పాఠశాల ప్రిన్సిపాల్ బళ్ళారి భాగ్యలక్ష్మి, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నల్లమల ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో మినీగురుకుల పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి చేస్తున్న కృషిని అభినందించారు. ఎమ్మెల్యే మార్గనిర్దేశనంలో పాఠశాల మరింత పురోగతి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుత్తి వెంకట్, నేనావత్ వెంకట్, శ్రీశైలం, ప్రణయ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వీధిలో బల్బులు వెలగాలి : సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు సూర్య న్యూస్:** ప్రతి వీధిలో బల్బులు వెలగాలని ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన ఎక్కడెక్కడ లైట్లు మరియు ఐమాక్స్ లైట్లు వెలగడం లేదో గమనించి అట్టి వాటిని మరమ్మతు చేయాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రతి లైట్ వెలిగే విధంగా మరమ్మతులు చేయించినట్లు ఆయన తెలిపారు. ఎక్కడ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వనపర్తి సెటిల్ బస్ స్టాప్ నుంచి రామాలయం ముందుగా బస్సు బస్టాండు చేరుకునేలా చర్యలు తీసుకునేందుకు ఆయన శనివారం ఆలయ కమిటీ సభ్యులతో మరియు గ్రామ పెద్దలతో చర్చించారు. ఎవరికి ఆటంకం కలగకుండా ఇట్టి చర్య చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధిలో పాల్పంచుకుంటున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలోని పలు కాలనీల గుండా పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని నార్య నాయక్ తండాలో ఈ నెల 12న సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నార్య నాయక్ తండా సర్పంచ్ ముడావత్ శివ నాయక్ మరియు హనుమంతనాయక్, బాబు నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తిగలవారు వివరణ కోసం 8501833973, 9347025139, 9440894375 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు. ఆటలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో వాసవి క్లబ్ 2026 నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు, వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడు కల్వ గురు ప్రసాద్ ,కార్యదర్శి ఏపూరి కిరణ్ కుమార్ ,కోశాధికారి కాపర్తి రామకృష్ణ , వనితా క్విన్స్ క్లబ్ సభ్యులుగా అధ్యక్షురాలు ఏపూరి సరిత, కార్యదర్శి ఓరుగంటి వీణ, కోశాధికారి కాపర్తి శ్వేత ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని నూతన సభ్యులు తెలిపారు.

## వీధిదీపాల పునరుద్ధరనతో కాలనీలలో అలముకున్న చీకట్లు మాటుమాయం

### - వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టి, ఎల్ఈడి దీపాలు ఏర్పాటు

### - సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామంలో అత్యంత అస్తవ్యస్తంగా ఉన్న వీధిదీపాలు నిర్వహణను గాడిలో పెడుతూ ఎల్ఈడి దీపాలు ఏర్పాటు చేసి ప్రధాన రహదారుల గుండ అదేవిధంగా కాలనీలను అలముకున్న చీకట్లను మటుమాయం చేస్తున్నట్లు అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి హనుమంత్ రెడ్డి అన్నారు. శనివారం అంబటి పల్లి గ్రామంలో విద్యుత్ వీధి దీపాల పునరుద్ధరణ పనులను తన భర్త మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంబుల శ్రీవాణి హన్మంత్ రెడ్డి వార్డ్ సభ్యులతో కలిసి వివిధ కాలనీలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను దశల భారీగా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యము, వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరా, మెరుగైనా విద్యా, వైద్యం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. గతంలో వీధి దీపాల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో ఫలితంగా వెలగని లైట్లతో కాలానీల్లో అంధకారం నెలకొని ఉండేదని అన్నారు. వెలగని వీధిలైట్లతో ప్రజలు పడుతున్న తీవ్ర అవస్థలు తొలగిస్తూ విద్యుత్ దీపాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టే దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలను కొనుగోలు చేసి పాడైన లైట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కూడల్లో ఫ్లడ్ లైట్ల ఏర్పాటు తో పాటు ప్రధాన రహదారుల గుండా సింగిల్ ఆర్మ్ లైటింగ్ను, కాలనీలో ఎల్ఈడి బల్బులు వేయిస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ అధికారుల సహకారంతో ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయించడం, అవసరమున్నచోట కొత్త స్తంభాలను ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని అన్నారు. వార్డు సభ్యుల సమన్వయంతో పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రగతికి ప్రతీకగా అంబటిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. రాత్రి వేళల్లో వెలుతురు లేక చీకట్లో నడవడం సహసంగా ఉండేదని ఇప్పుడు లైటింగ్ వేయించడంతో ప్రమాదాలు తొలగిపోతాయని, రాత్రివేళల్లో సురక్షితంగా ప్రయాణం సాధ్యమవుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జంబుల హన్మంత్ రెడ్డి,వార్డు మెంబర్ పర్వతాలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాజేష్ ,పార్టీ సీనియర్ నాయకులు మాధవులు, భూపాల్,రవి,చాంద్ పాషా,సుదర్శన్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**రేవల్లి సూర్య న్యూస్ :** మండలంలోని నాగపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ క్రికెట్ పోటీలు గత 20 సంవత్సరల క్రితం ఒక క్రీడా మిత్రుని స్మరకంగా ప్రారంభమై ఇప్పటి కి నిర్విరమంగా దాతల సహకారం తో గ్రామ యువకులు కొనగిస్తున్నారు. ఈ పోటీలు గ్రామంలో ఉన్న నాగం వెంకట్ రెడ్డి క్రీడా మైదానంలో ఏర్పాటుచేశారు. ఈ పోటీలను ముఖ్య అతిథులు గా సింగల్ విండో చైర్మన్





లోడే రఘు యాదవ్ పాల్గొన్నారు. . ఈ పోటీలా నిర్వహణకు గ్రామం నుంచి పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వారిలో ప్రథమ బహుమతి ఎం డి సుల్తాన్ అలీ 20వేల రూపాయలు, ద్వితీయ బహుమతి మరికంటి వేణుగోపాల్ 15 వేల రూపాయలు,బాల్స్, క్రీడాకారుల పథకాల కొరకు 10వేల రూపాయలు యాలాల చందు,క్రికెట్ బ్యాట్స్ చెన్నకేశవులు ఇచ్చారు ,చివరి రోజు క్రీడాకారుల భోజన సౌకర్యం కోసం బూసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దాతలుగా ముందుకు వచ్చారు. టోర్నమెంట్కు వెన్నుదన్నుగా నిలిచిన గ్రామస్తులకి, దాతలకు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో జట్లు తరలిరావడంతో నాగపూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. క్రీడాకారుల ప్రతిభను చూసేందుకు గ్రామస్తులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున మైదానానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో క్రీడా దాతలు ఎం డి సుల్తాన్ అలీ,దొడ్డి చెన్న కేశవులు,పోటీలా నిర్వాహకులు, గ్రామ నాయకులు, ఏ శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,శ్యామ్ సుందర్ చారి, బ్రహ్మ చారి, ఎన్ హరీష్, పరుశరామ్ తదితదురులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి



**మల్దకల్ సూర్య:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అప్పుడే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందని గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శనివారం సంక్రాంతి ప్రీమియర్ లీగ్- 2 గ్రామ యూత్ ఆధ్వర్యంలో (స్రూూ) క్రికెట్ టౌర్నమెంట్ ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిదిగా సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి పాల్గొన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా నైపుణ్యతలు కలిగి ఉండాలి క్రీడలవల్ల మనకు శారీరకంగా మానసికంగా లభిస్తుంది. క్రీడల వల్ల మనకు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగింది. విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలి. క్రికెట్ లో గ్రామీణ ప్రాంతాల్లో నుండి క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కావాలి అని ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి. గెలిచిన ఓడిన నిరుత్సాహ పడకూడదు. ఓటమి విజయానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చేపల కండ్ల కర్రెన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంకల గోకరన్న, బి గోవిందు, గర్క వెంకటన్న, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, ఆశన్న, శ్రీను, వెంకటన్న, నారాయణ నాయుడు, జగదీష్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, జహీర్, బి కృష్ణ, రాముడు, మెకానిక్ గోవిందు, వడ్డే గోపాల్, బ్రహ్మయ్య, రఘు గౌడు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి చీఫ్‌ను సన్మానించిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు,రాష్ట్ర బిజెపి సంస్థాగత కార్యదర్శి చంద్ర శేఖర్ తివారిలను శనివారం హైద్రాబాద్ పార్టీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాదీ రఘువీర్ యాదవ్,సహాయ న్యాయవాదులు నందు నామాజీ,కూర్మన్న గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మన ప్యానెల్ విజయం సాధించేందుకు కృషి చేయాలని,అలాగే పాలమూరు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లను కోవడం చేసుకునేలా పని చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు న్యాయవాదులు నర్సింహులు,రామచంద్రయ్య పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శనివారం స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెహదీపట్నం కు చెందిన స్వామి వివేకానంద సేవా సమితి బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరంలో 52 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు బాలు, జిందె శ్రీనివాసులు, సంతోష్ కుమార్, బిజెపి నాయకులు సూరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కీలకం

### - మండల వ్యవసాయాధికారి రమేష్ నాయక్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ రైతులకు సూచించారు. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు కాకుండా, కొత్త రైతులు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, పట్టాదారి పాస్‌బుక్, అలాగే ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవడం ద్వారా రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు, సహాయాలు పొందేందుకు అర్హులవుతారని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వ్యవసాయ విస్తరణాధికారి లేదా మీసేవ కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

## ముదిరాజ్ నూతన కమిటీ ఎన్నిక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సమావేశం మండల కేంద్రంలో శనివారం జరిగింది.ఈ సమావేశంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బృంగి రవీందర్, అధ్యక్షులుగా పుట్టి తిరుపతయ్య, ఉపాధ్య క్షులుగా కృష్ణయ్య, హేమలత, ప్రధాన కార్యదర్శిగా చిర్ప నర్సింలు, కోశాధికా రిగా మాడేమోని రాజు, కార్యదర్శిలుగా పుట్టి ఆంజనేయులు, బోల రా ఘవేంద ర్, కార్యవర్గ సభ్యులుగా రాజు పటేల్, మాడేమోని నరసింహులు, కోట్ల రాజేష్, చిర్ప కృష్ణయ్య, పుట్టి ఆంజనేయులు, పుట్టి శ్రీను, రాములు, జానకి రాములు, లక్ష్మయ్యలను ఎన్నుకున్నట్లుగా అధ్యక్షులు పుట్టి తిరుపతయ్య తెలిపారు.

## స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన - గుండా మనోహర్



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి ఉన్నత విద్యా అవకాశాలు అందించాలనే దృఢ సంకల్పంతో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన లభించిందని మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక శిక్షణ శిబిరానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం ఈ అర్హత (స్క్రీనింగ్) పరీక్షను నిర్వహించినట్లు ఆయన వివరించారు. అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి, 50 రోజులపాటు పూర్తిస్థాయి రెసిడెన్షియల్ విధానంలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు, వారికి మంచి పౌష్టికాహారం, వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని స్థానిక మాడ్రన్ స్కూల్‌లో ఈ స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించగా, విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని గుండా మనోహర్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు చొప్పున మొత్తం 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న పోటీ సామర్థ్యం, ప్రతిభకు స్పష్టమైన నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందితే జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించగలరనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, వారికి మరింత లోతైన, లక్ష్యోన్నతమైన శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన 150 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా, 50 రోజులపాటు పూర్తి రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ప్రత్యేకంగా రూపొందించిన అకడమిక్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన విద్యావాతావరణం కల్పించడంతో పాటు, గణితం, సైన్స్, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఐఐటి లో సీటు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక సమానత్వం పెంపొందడంతో పాటు, మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని గుండా మనోహర్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈతరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్న ఆలోచన ఎమ్మెల్యే యెన్నంకి ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని రెండవ పట్టణ సీఐ జియాయుద్దీన్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షను వందేమాతరం ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సొంబూపాల్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

## అయిజ చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం

### - అటకెక్కిన క్లస్టర్ పథకాలు.. అందని లిఫ్ట్ మిషన్లు





**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని చేనేత కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం అభివృద్ధికి అందిస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో కార్మికులకు అందకుండా పక్కదారి పడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని గద్వాల, గట్టు, మాచర్ల, రాజోలి ప్రాంతాల్లో చేనేత కార్మికులకు లిఫ్ట్ మిషన్లు పంపిణీ చేసి ప్రోత్సహిస్తున్న అధికారులు, అయిజ పట్టణ కార్మికులపై ఎందుకు వివక్ష చూపుతున్నారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. గతంలో అయిజ, ఎక్లాస్‌పురం, ఆరగిద్ద గ్రామాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, ఎక్లాస్‌పురం గ్రామంలో ఈ క్లస్టర్ ప్రారంభోత్సవం సామాన్య కార్మికులకు తెలియకుండానే రహస్యంగా నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్లస్టర్ పరిధిలోకి వచ్చిన వందకు పైగా లిఫ్ట్ మిషన్లు ఏ ఒక్క అసలైన కార్మికుడికి అందలేదని సమాచారం. మిషన్ల పంపిణీ గురించి క్లస్టర్ పాలకవర్గాన్ని ప్రశ్నిస్తే, ఒక్కో మిషన్‌కు పదివేల రూపాయల చొప్పున లంచం అడుగుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు క్లస్టర్ నడుస్తుందో లేదో కూడా తెలియని అయోమయ స్థితిలో కార్మికులు ఉన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, అయిజ క్లస్టర్ పరిధిలో జరిగిన అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని వారు కోరుతున్నారు. గద్వాల, రాజోలి ప్రాంతాల మాదిరిగానే అయిజ, ఎక్లాస్‌పురం, ఆరగిద్ద పరిధిలోని ప్రతి అర్హత కలిగిన చేనేత కార్మికుడికి ఉచితంగా లిఫ్ట్ మిషన్లు పంపిణీ చేసి, తమకు న్యాయం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యాదవులు రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలి

### - సర్వ అధికారాలు రాష్ట్రపతి తర్వాత సర్పంచులకే

### - ప్రతి యాదవ సర్పంచ్ సీఎం స్థాయికి ఎదగాలి






**సూర్య, వనపర్తి ప్రతినిధి:** యాదవులు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం మాజీ చైర్మన్ పెండెం కురుమూర్తి యాదవ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాములు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవులు కోరారు.వనపర్తి జిల్లాలోని 14 మండలాలలోని అన్ని గ్రామ పంచాయతీ యాదవుల సర్పంచులకు,ఉపసర్పంచులకు సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రం సమీపంలో గల శ్రీకృష్ణ దేవాలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవి ఏర్పడిన యాదవులు పెద్ద సంఖ్యలో గెలవాలని వారు కోరారు.సర్పంచ్ పదవి అంటే గ్రామానికి ప్రథమ పౌరుడు అని రాష్ట్రపతికి ఉన్న అధికారాలు సర్పంచ్ కు ఉంటాయని వారన్నారు.ప్రభుత్వాలు ఏవి ఉన్న సర్పంచ్లు మాత్రం అధిక సంఖ్యలో గెలవాలని యాదవ అభివృద్ధి పథకాల సాధన కోసం తమ వంతు కృషి చేసుకోవాలని వారు కోరారు.గతంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో యాదవ జాతి అభివృద్ధికి పాటుపడ్డారని,అదే తరహాలో కాంగ్రెస్ పార్టీలో ఉండే ప్రజాప్రతినిధులు కూడా యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు కోరారు.యాదవులు జిల్లాలో దాదాపు 24 శాతం ఉన్నారని యాదవులు ఓటు వేసే యంత్రాలు కాదని ప్రజా ప్రతినిధిలుగా గెలిచే ఆయుధాలుగా ఉండాలని వారు కోరారు.జిల్లాలో ఉండే సర్పంచులు ఉపసర్పంచులు ఒకే చోటకు చేరుకొని పండగ వాతావరణంలో ఘన సన్మానం చేసుకోవడం హర్షించదగా విషయమని వారన్నారు.వనపర్తికి చెందిన సామాజిక సేవ వేత్త వాగ్దేవి జూనియర్ కళాశాల, యజమాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాదవులకు భోజన వసతి సర్పంచి ఉప సర్పంచ్ కు శాలువాలు, డైరీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారిణి కి రూ. 5000 ఆర్థిక సాయం అందించిన బి.గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్ :** గత డిసెంబర్ 28 నుండి 30 వరకు మేడ్చల్ జిల్లా కీసరలో జరిగిన 19 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ రోడ్డు స్పీడ్ 10 కిలోమీటర్లు సైకిలింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో కృష్ణ మండలం, ముడుమాల్ విద్యార్థిని అంబిక పాల్గొని క్రీడా ప్రతిభను చాటి సిల్వర్ మెడల్స్ సాధించి, జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికై, ఈ నెల 12 నుండి 17 వరకు జార?ండ్ రాష్ట్రం రాంచి పట్టణంలో జరుగు జాతీయ స్థాయి సైకలింగ్ పోటీలలో పాల్గొనుటకు తరలి వెళ్తున్న. కె.అంబిక ను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆశీర్వాదం పొంది, తరలి వెళ్తున్న సందర్భముగా మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న మక్తల్ లో ఘనంగా సన్మానించి, అభినందించి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయము కె.అంబిక కు అందించినట్లు పాఠశాల పిఈటి మీనా కుమారి తెలిపారు. సైకిలింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా జిల్లా నుండి జాతీయస్థాయి సైకలింగ్ పోటీలలో పాల్గొనబోతున్న అంబిక జాతీయ స్థాయిలో రాణించాలని, పూర్తి సహకారం అందిస్తానని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి .భాస్కర్ ,బి. సంజన ,సిద్ధి లింగయ్య, పిఈటి మీనా కుమారి, అంబిక అన్న పరశురాం పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి: జాన్ సుధాకర్ జిల్లా వ్యవసాయ అధికారి



**ధన్వాడ సూర్య న్యూస్ :** ఫార్మర్ రిజిస్ట్రీ లో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కిష్టాపురం మరియు మందపల్లి లో జరిగిన్నటువంటి రైతు రిజిస్ట్రీ ప్రక్రియను సందర్శించడం జరిగింది. ప్రతి రైతు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలి , కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని పథకాలు లబ్ధి పొందుటకు తప్పనిసరిగా ప్రతి రైతు రైతు రిజిస్ట్రీ చేసుకోవాలి, రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రైతులు తమ యొక్క ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ వివరాలు మరియు ఆధార్ కు లింకు ఉన్న మొబైల్ నెంబర్ ను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద లేదా దగ్గరలోని మీసేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ జి కొండయ్య, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ , ఏఈఓ లు జైన్ సింగ్, రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జిల ఎన్నిక



**కోడేరు, సూర్య న్యూస్:** కోడేరు మండల ఎంఆర్పిఎస్ నూతన మండల ఇన్చార్జి నాయకులను ఎన్నుకున్నారు. మండల ఇన్చార్జిలుగా శీలం అగ్ర స్వామి మరియు మిద్దె భగవంతు లను ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ, జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్చార్జి కొండూరు రాములు మాదిగ, ఎం ఎస్ పి పార్టీ అధికార ప్రతినిధి సిహెచ్ రాజమౌళి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమనాథ్ మాదిగ, రాకేష్, అర్జున్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై వేణుగోపాల్‌కు సన్మానం



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వేణుగోపాల్ ను కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ మాసయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వేణుగోపాల్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు - ఎస్సై అశోక్ బాబు



**మాగనూర్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు మాగనూరు ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో మాగనూర్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివిధ షేపుల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్సై పేర్కొన్నారు.

## నూతన ఎస్సైగా బాధ్యతల స్వీకరణ



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా వేణుగోపాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన డి. జగదీశ్వర్, మదనపూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంతో వనపర్తి వీఆర్ లో ఉన్న ఎస్సై వేణు గోపాల్ కోడెర్ మండల ఎస్సై గా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని, ట్రాఫిక్ ఉల్లంఘనలు పాటించాలని (హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెట్టడం చేస్తే కఠినంగా వ్యవహరిస్తానని) దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పోలిసుల విధులను ఆటంకం కల్గించవద్దు అని, ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు.

## ఈనెల 14న మహిళలకు ముగ్గుల పోటీలు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ పక్కల ఈనెల 14న ఉప్పల చాటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్ తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీలోని మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు, మొదటి బహుమతి 5 మంది మహిళలకు మూడు వేలతో పాటు పట్టుచీర బహుమతి, రెండవ బహుమతి 5 మంది మహిళలకు 2000 రూపాయలతో పాటు 5 పట్టుచీరలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని గణేష్ తెలిపారు, ముగ్గుల పోటీ లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు చీర బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు, సంక్రాంతి పండగ సంప్రదాయాలకు అనుగుణంగా ముగ్గులు వేయాలని, ఎవరి ముగ్గుకు వారే రంగులు తెచ్చుకోవాలని తెలిపారు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గణేష్ కోరారు. ఈ సమావేశంలో సుశీల, వెంకటేష్, రాజు, కృష్ణ తదితరులు ఉన్నారు.

## మిడ్జిల్ తహసిల్దార్‌గా స్వప్న బాధ్యతల స్వీకరణ



**సూర్య న్యూస్ మిడ్జిల్:** మండల నూతన తహసిల్దార్‌గా స్వప్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేసిన రాజు డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్‌తో బదిలీ పై వెళ్లారు. ప్రస్తుతం దేవరకద్ర మండలంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న స్వప్న ను మిడ్జిల్ మండలం తహసిల్దార్ గా బాధ్యతలు అప్పగించారు.

## ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధిగా పని చేయాలి. మక్తల్, సీఐ. రామ్ లాల్




**మక్తల్ సూర్యన్యూస్:** ప్రజలకుప్రభుత్వానికి పత్రికలు వారధిగా పనిచేయాలని మక్తల్ సీఐ రామ్ లాల్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సిఐ రామ్ లాల్ జన్మదిన సందర్భంగా శాలువతో సన్మానం చేసి కేక్ కట్ చేసి వచ్చిన మిత్రులతో కలిసి సిఐ రామ్ లాల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వారు అక్కడికి విచ్చేసిన ఇతర పాత్రికేయ మిత్రులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు నూతన సంవత్సరం మన తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజు, సురేష్, అశోక్, లక్ష్మణ్, నరేష్, చంద్రశేఖర్, సంజీవ్, గోవిందు, సురేష్, పురుషోత్తం గౌడ్, రాజశేఖర్ గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు - ఎస్సై అశోక్ బాబు



**మాగనూర్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని చైనా మాంజా విక్రయాలను అ రి క ట్టే ం దు కు మాగనూరు ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో మాగనూర్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివిధ షేపుల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్సై పేర్కొన్నారు.

## పెద్దపల్లి విద్యార్థి ప్రాజెక్టుకు జాతీయ స్థాయికి ఎంపిక



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీకి ఎంపికైంది, పదవ తరగతి విద్యార్థి గీతా మాధురి చాలా సులభంగా తక్కువ ఖర్చుతో యూరియా డిఏపి పొటాష్ ఒంటి ఎరువులను మొక్కజొన్న పత్తి మిరప వంటి మిట్ట పంటలకు అందించే ఆటోమేటెడ్ ఫర్టిలైజర్ పరికరాన్ని తయారుచేసింది, ఈనెల 9 న కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రవేశపెట్టింది, నిర్వాహకులు గీతామాధురి ప్రాజెక్టును జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు, అదేవిధంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి విద్యార్థి గీతామాధురికి బంగారు పతకం ప్రశంస పత్రం జ్ఞాపకను అందజేశారు, డిఈవో రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు తదితరులు గైడ్ టీచర్ చాంద్ భాషా, విద్యార్థి గీతామాధురికి అభినందనలు తెలిపారు.

## వివేకానందుడి బోదనలు ఆదర్శనీయం

### - ఘనంగ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు





**దామరగిద్ద సూర్య న్యూస్ :** ఈశ్వర నియుక్త మహా వక్త, వేదాంత శిరోభూషణ, దేశభక్త సార్వభౌమ అని కీర్తించబడిన శ్రీ స్వామి వివేకానందుడి బోధనలు మనందరికీ ఆదర్శనీయమని జీవన్ముక్తేశ్వర మఠం గ్రామ అధ్యక్షుడు బసప్ప, సర్పంచ్ తిరులమ్మ భగవంతు, మాజీ సర్పంచ్ బాలప్ప అన్నారు. శనివారం మండలంలోని మద్దెల బీడు గ్రామ శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద 164 వ జయంతి ( తిథి ప్రకారం) ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు భారతదేశ ఔన్నత్యాన్ని హైందవ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నేటి యువతరం ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఉదయం నగర సంకీర్తన సుప్రభాత సేవ మంగళ హారతి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివ స్వాములు, మాజీ సర్పంచ్ బాలప్ప, మాజీ ఎంపిటిసి గోపాల్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, అంజప్ప, నరసింహులు తిరుమలేష్, మోహన్ వెంకటప్ప, సాయి రెడ్డి, స్వాములు శేఖర్, ఆనంద్, సుభాష్, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలో ఉన్న 19 మందిఅయ్యప్ప స్వాములు శనివారం శబరిమలకు బయలుదేరారు. అంతకుముందు అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామం మొత్తం అయ్యప్ప నమస్కరణతో మారు మోగింది. శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములకు సర్పంచ్ సంపత్ కుమార్ పదివేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులుతదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సురక్ష పీపుల్ హాస్పిటల్స్ సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 265పైగా రోగులను పరీక్షించి ఉచిత మందుల పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిఏ చైతన్య ఎంఎస్ జనరల్ అదేవిధంగా సర్జన్ డాక్టర్ టి కిరణ్మయి సురక్ష హాస్పిటల్, జ్ఞానేశ్వర్ ల్యాబ్ టెక్నీషియన్, బాలరాజ్ ఫార్మసీ, జ్యోతి, సీతారాం. పిఆర్ఓ దశరథం,హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి శివశంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దార్ల కాశన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ భర్త వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంత్ నాయుడు





**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని తన పుట్టినరోజు సందర్భంగా మాజీ జెడ్పిటిసి,బాసు శ్యామల, హనుమంతు నాయుడు దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామివారి ఆశీస్సులను పొందారు. అనంతరం బాసు శ్యామల హనుమంతు నాయుడు ని ఆలయ చైర్మన్ ప్రహ్లాద్ రావు శాలువాతో ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** విద్యార్థుల చుక్కల ముగ్గులు ఐక్యతకు,భోగి మంటలు నూతన కాంతులకు నిదర్శనం. ఉత్తరాయణ ప్రారంభం పగలు సమయం ఎక్కువ.. ప్రిన్సిపాల్ నేడు వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన శ్రీ వాణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సరంలో జరుపుకునే తొలి పండుగ ఈ సంక్రాంతి ఈ సందర్భంగా పాఠశాలలోనీ విద్యార్థినీలకు ముగ్గుల పోటీని (రంగవల్లులు) ఏర్పాటు చేశారు ,మరియు భోగి మంటలతో, భోగి పళ్ళతో, గాలిపటాల విన్యాసాలతో, విద్యార్థుల నృత్య ప్రదర్శనతో ఘనంగా సంక్రాంతి వేడుకలను పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అడ్వైజర్ టీజే.విశ్వేశ్వర్ పాల్గొన్నారు. మరియు ప్రిన్సిపాల్ లతా మరియు గంగాధర్ , విపి అభిలాష మరియు ఉపాధ్యాయులు శాంత, చైతన్య, నాగలక్ష్మి, నసీమ,రాదామని, శిరీష, పార్వతి, భారతి, స్వర్ణ, సాయ, రుచి, తెలుగు తిరుమలేష్, వెంకటేష్ గౌడ్,సతీష్ నసీబ్,నోఫెల్ సుభాషిప్ తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థునీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పాఠశాల విద్యార్థినీలకు నిర్వహించిన రంగవల్లుల పోటీలలో మొదటి బహుమతి జీ.వైష్ణవి,అమూల్య (తొమ్మిదవ తరగతి),రెండవ బహుమతి సుహాసిని,ఐశ్వర్య పదవ తరగతి మూడవ బహుమతి అల్కానంద,అలేఖ్య (తొమ్మిదవ తరగతి) గెలుపొందిన విద్యార్థులకు మరియు పాల్గొన్న విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల అడ్వైజర్ టి.జె.విశ్వేశ్వర్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీని నిర్వహించడం మరియు భోగి మంటలను ఏర్పాటు చేయడం, గాలిపటాలను ఎగురవేయడం, భోగి పళ్ళను విద్యార్థులకు ఆశీర్వచనాలుగా తలపై ఇలా విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి తెలియజేయడం జరిగినది. సంక్రాంతి పండుగను మూడు రోజులు మొదటి రోజు భోగి,రెండవ రోజు మకర సంక్రాంతి,మూడవ రోజు కనుమగా జరుపుకుంటాము అని తెలిపారు. ఉషస్సుతో ఉత్తరాయణం ప్రారంభం,రైతు జరుపుకునే ఈ ప్రకృతి ఉత్సవం,శ్రీ వాణి పాఠశాలలో జరిగెను ఆనందోత్సాహాలతో ఈ సంక్రాంతి సంబరం అని తెలియజేస్తూ 8,9,10వ తరగతి విద్యార్థులకు ముగ్గుల పోటీని ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి విద్యార్థి కూడా ఒక మంచి సందేశాత్మకమైన ముగ్గులను రంగులతో అందంగా వేయడం ఉపాధ్యాయులందరినీ ఆకర్షించింది అని తెలియజేస్తూ అందరికీ ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





**ఐజ సూర్యన్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పండుగ సెలవులకు ముందే పాఠశాల ప్రాంగణంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలు, విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, ఒగ్గు కథల ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం ఒక పల్లెటూరిని తలపించింది. విద్యార్థులు గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వ్యవసాయం మరియు రైతు ప్రాముఖ్యతను చాటిచెప్పే ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో అలంకరించి పండుగ శోభను తీసుకువచ్చారు. సంక్రాంతి ప్రత్యేక పిండి వంటల ప్రదర్శనతో పాటు విద్యార్థుల ఆటపాటలు అందరినీ అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ ఆర్. మల్లికార్జున మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులకు మన పండుగలు, ఆచారాల పట్ల అవగాహన కల్పించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఆర్. సుజాత విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాలలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి : ప్రిన్సిపల్ రామకృష్ణ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** క్రీడలు మానసిక శారీరక ఉత్సాహం కలిగిస్తాయని నారాయణపేట సాయి కోఆపరిటివ్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేక్ ఉత్సవ పేరిట శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థు లకు స్థానిక కళాశాల మైదా నంలో క్రీడా పోటీలను నిర్వహించారూ. ఈ సంద ర్భంగా క్రీడలు ప్రారంబించిన ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లా డుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసాన్ని స్తాయని అన్నారు. ఆరోగ్య వంతమైన శరీరము ఆరో గ్యవంతమైన మనసును కలి గి ఉంటుందని అన్నారు. అ లాంటి విద్యార్థులే విద్యా రంగంలో ఎలాంటి సవాలనై నా ఎదుర్కొంటారని అన్నా రు. ప్రతి సంవత్సరము ఉమ్మడి జిల్లాలో ఏ జూనియ ర్ కళాశాల నిర్వహించని విధంగా విద్యార్థుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు. క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఈరోజు క్రీడా మైదానంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, చెస్,రంగోలి వినోదభరితమై న క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో అమ్మాయిలు, అబ్బాయిలు వేరు వేరుగా ఉత్సాహంగా పాల్గొని ఆనందంతో పరవశించారు. కబడ్డీలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న భానుప్రియ టీం, మొదటి స్థానంలో ఎమ్.పిసి. ద్వితీయ సంవత్సరము నమ్రత టీం ద్వితీయ స్థానంలోనిలిచింది. అబ్బాయిల విభాగంలో శ్రీకాంత్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యా ర్థుల టీం, అకిరా నందన్ సిఇసి మొదటి సంవత్సరం టీం ద్వితీయ స్థానంలో నిలి చింది. ఖో ఖో వి భాగంలో బాలికల విభాగంలో భాను ప్రియ టీం ఐశ్వర్య టీంలు అబ్బాయిల విభాగంలో కళ్యాణ్ టీం మొదటి స్థానం లో అచ్యుత్ టీం ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ కార్య క్రమంలో కళాశాల యాజమా న్య సభ్యులు వై జనార్ధన్ రెడ్డి,శంకర్,శశికుమార్,రఘుపతి రెడ్డి,గరిడి రఘుప తి,వ్యాయామ ఉపాధ్యాయు లు రమణ,లక్ష్మి,హారిక సాదిక్,రవి,అజయ్ కళాశాల బృందం రాజు, రాయుడు, రవిబాబు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో పెద్ద చింతకుంట పరిధిలో ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం పాఠశాలలో నిర్వహించిన ముందస్తు వేడుకలు కనువిందు చేశావి. విద్యార్థులంతా రంగురంగుల సాంప్రదాయంగా దుస్తుల్లో ముసబై పండగ శోభనం తీసుకొచ్చారు. పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన భోగిమంటలు గగ్గిరెద్దుల విన్యాసాలు హరిదాసుల కీర్తనలతో ఆ ప్రాంతమంతా కోలాహారంగా మారింది. విద్యార్థులు సంఘు ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి ముచ్చట గొల్పారు. సంక్రాంతి కనుమ పండుగ గల విశిష్టతను చాటిచెప్పేల విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచావి ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన గొప్ప సంస్కృతిని సాంప్రదాయాలను నేటి తరం పిల్లలకు పరిచయం చేయడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆధునిక కాలంలో పిల్లలను తమ మూలాలను మర్చిపోకుండా ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు వారిలో స్ఫూర్తిని నింపుతామని పేర్కొన్నారు. విద్యార్థులు ఆటపాటల కేరింతలతో పాఠశాల మైదానం ఒక పల్లెటూరిని తలపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి ని సన్మానించిన సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్



**పెద్దమందడి న్యూస్ సూర్య :** పెద్దమందడి మండల కేంద్రానికి నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన జలంధర్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతే తమ ప్రథమ కర్తవ్యం అని గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని శాంతియుతంగా వాతావరణం నెలకొల్పేందుకు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు మీరందరూ కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి పెద్దమందడి తెలుగు మత్స్యశాఖ అధ్యక్షులు వాకిటి నరేష్ కుమార్ కొత్త వెంకటన్న ఉపాధ్యక్షులు వాకిటి రమేష్ ప్రధాన కార్యదర్శి కొత్త సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య




**మల్దకల్ సూర్య న్యూస్:** హైదరాబాదులో నీటిపారుదల శాఖ మంత్రి పౌరసరఫర శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని శనివారం గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గద్వాల్ నియోజకవర్గం పలు అభివృద్ధి పనుల గురించి సంబంధించిన పలు అంశాల మీద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో చర్చించారు. వీరు వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో నవాబుపేట మండల వ్యాప్తంగా దళిత సామాజిక వర్గం నుంచి సర్పంచులుగా, వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థులకు శనివారం హైదరాబాద్ లో జరిగిన దళిత బహుజన పారిశ్రామిక యూనిన్ రాష్ట్ర మహాసభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుల-జాతి వివక్ష నిర్మూలన గ్లోబల్ కన్వీనర్ నామాల పాల్ దివాకర్ చేతుల మీదుగా, సర్పంచులు కోస్గి కమలమ్మ కుమార్, వెంకటయ్య, డిప్యూటీ సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు బాలయ్య, శేఖర్, బాలమణిలు ఘనంగా సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పారిశ్రామిక యూనిన్ రాష్ట్ర అధ్యక్షులు చింతకింది ఆనంద్, తిరుమలయ్య, నర్సింలు, శాంతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ కిట్ అందజేత



**కృష్ణ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం కున్సి గ్రామ యువకులకు మండల కాంగ్రెస్ నాయకులు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని, గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ, శరణు బసవ, శ్రీనివాసులు ,నాగేందర్ , శరణ్, మల్లేష్, రామచందర్, అశోక్, పల్లె శివప్ప, మహాదేవప్ప, రాజు, మహాదేవ్, సంజీవ్, వన్నెష్, ఖాసిం గౌడ్, కురువ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో 12 నుంచి 13 వరకు అచ్చంపేట తాలూకా స్థాయి కబడ్డీ పోటీలు

**లింగాల, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండల కేంద్రమైన లింగాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 13 వరకు రెండు రోజులపాటు అచ్చంపేట తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పృథ్వీరాజ్ శివప్రసాద్ గౌడ్ చిన్న నరసింహ శనివారం తెలిపారు. ప్రాచీన భారతీయ క్రీడగా ప్రసిద్ధి చెందిన కబడ్డీ క్రీడలో గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12, 13 తేదీలలో నిర్వహించే పురుషుల విభాగంలో తాలుక స్థాయి కబడ్డీ పోటీలలో ఆసక్తి గల జట్లు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు 11 వ తేదీ రాత్రి వరకు చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి బహుమతి విజేతకు షీల్డ్ తో పాటు 20వేల రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు షీల్డ్ తో పాటు పదివేలు, మూడో స్థానం నిలిచిన జట్టుకు షీల్డ్ తో పాటు ఐదు వేల రూపాయలు బహుమతులు ఇవ్వన్నటు వెల్లడించారు. వివరాలకు పృథ్వీరాజ్ 939069 5701, శివ ప్రసాద్ గౌడ్ 7093 210 302, చిన్న నరసింహ 9398119148 కు సంప్రదించాలని కోరారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ల విడుదల : ఎమ్మెల్యే




**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరం క ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో జనవరి 15 నుండి 22 వరకు జరిగే శ్రీ ఉమామహేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల పోస్టర్లను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సీనియర్ శ్రీనివాసరావు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దచింతరేవుల ఆంజనేయ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**ధరూర్ సూర్యాన్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ధరూర్ మండల పరిధిలోని పెద్దచింతరేవుల గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించినారు. తేదీ 21-01-2026 నుండి తెప్పోత్సవం తేదీ: 22-01-2026 రథోత్సవం తేదీ: 23-01-2026 28-01-2026 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు గిరిరావు, నాయకలు ప్రభాకర్ గౌడ్, కురుమన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళితవాడ సమస్యలపై నిర్లక్ష్యం తగదు

### - సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్

**పాలమూరు సూర్య న్యూస్:** పాత పాలమూరు దళితవాడ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు అని సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ అన్నారు. పాత పాలమూరులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో పాత పాలమూరు దళిత కాలనీ సమస్యలపై చేపట్టిన సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేనందున మురుగు వాసన, దోమలు ఈగలు పందులు కుక్కలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్వర్తులు కూలిపోయిన పట్టించుకోలేదన్నారు. ఎస్సీ కమిటీ హాలుదగ్గ రున్న సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని కూల్చివేసి కొత్తవి నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. చెడిపోయిన హ్యాండ్ పంపును రిపేరు చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో కాలనీలో




రోడ్లు, కల్వర్టు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతోపాటు కాలువ అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ డి ఈ విజయ్ కుమార్ ను కలసి వినతిపత్రం ఇవ్వగా స్పందిస్తూ పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆది విష్ణువర్ధన్, రాజ్ కుమార్, వర్ధ గాలన్న, కమర్ అలీ, ప్రశాంత్, ఈశ్వర్, నందు పెద్ద రంగయ్య,, తుపడా వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

## పెద్దవార్వాల్‌లో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గండీడ్ మండలంలోని పెద్దవార్వాల్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు.శనివారం నాడు ఈ టోర్నమెంట్‌ను యువ నాయకులు వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దేహదారుఢ్యం కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడల పట్ల తనకు ఎంతో ఆసక్తి ఉందని, అందుకే క్రీడాకారులకు తన వంతు సహాయాన్ని అందిస్తానని అన్నారు.టోర్నమెంట్‌లో పాల్గొంటున్న ఐదు కబడ్డీ జట్ల క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా,తమ వంతు సహాయంగా అవసరమైన మద్దతును అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757